05ATP17_05ATP17.qxd 17-05-2025 PM 11:09 Page 1



## సమస్యలను పరిష్కరించడంలో పోలీసు వ్యవస్థ విఫలమవుతోంది

-తాడిపత్రి ఏఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరిపై జెసి మండిపాటు

పెద్దవడుగూరు, మే 17 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని పెద్దవడుగూరు, తాడిపత్రి ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించడంలో పోలీసు వ్యవస్థ విఫలమవుతోందని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన పెద్దవడుగూరులో పర్యటించి ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు.



మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

ఈ సమావేశంలో పెద్దవడుగూరు మండల ప్రజలు గ్యాస్ లేక గత మూడు మాసాలుగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన శివప్రసాద్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకురాలు సరస్వతిని పిలిపించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. దీంతో ఆమె మాట్లాడుతూ సూర్య ప్రభాకర్‌రెడ్డి (బాబు) తన గ్యాస్ గోడౌన్‌కు, కార్యాలయానికి తాళాలు వేసి అడ్డంగా రాళ్లు వేసి ఎవరికి గ్యాస్ సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారని ఈ విషయమై పోలీసులకు చెప్పిన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే సరస్వతి కుమారుడు పై కూడా దాడులకు దిగుతున్నా వారిపై కేసులు కట్టకుండా పోలీసు ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారంటూ అగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని మార్లు వారిపై దాడి చేసిన పోలీసులు, పౌరసరఫరాల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారంటూ మండిపడ్డారు. వచ్చే బుధవారం లోపు ఈ సమస్యకు పరిష్కారం చూపకపోతే పోలీస్ స్టేషన్ వద్దనే ఆందోళనకు కూర్చుంటామంటూ జె.సి హెచ్చరించారు. అలాగే తాడిపత్రి సివిఆర్‌టి ఇంజనీరింగ్ కళాశాలపై ఎన్నిసార్లు కేసు నమోదైనా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఏఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరిపై ఆయన మండిపడ్డారు. కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. శివప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ యజమానురాలు కుమారుడు పై దాడి చేసిన సూర్యప్రభాకర్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని జె.సి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్యాస్ వినియోగదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## దేవాలయంలో రేకులషెడ్డు ఏర్పాటు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం,రేకుల షెడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

యల్లనూరు, మే 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి దేవాలయంలో దాతలు సురేష్, సరస్వతి కుటుంబసభ్యులు సహకారంతో దాదాపు 3 లక్షల రూపాయలతో రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు. ఈ రేకులషెడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మార్కెట్‌యార్డ్ మాజీ చెర్మెన్ భోగతి నారాయణరెడ్డి, ఆయన సతీమణి గంగమ్మ, ఎంపిడిఓ వాసుదేవరెడ్డిలు హాజరై రేకులషెడ్డును ప్రారంభించారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని చుక్కలూరు క్రాస్‌లో శనివారం వీధి నాటకం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో తరిమెల రాజు కళా బృందంచే వీధి నాటకం ద్వారా హెచ్ఐవి. ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలా సమాజములో కలసి జీవించాలి, క్షయ వ్యాధి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగము గురించి వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఏరియా ఆసుపత్రి కౌన్సిలర్ ప్రతిభ, మాస్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ పియు 2 తాడిపత్రి ప్రాజెక్ట్ మేనేజర్ ఫోన్. జగన్నాథ్‌రెడ్డి, ఎఎన్ఎం విజయలక్ష్మి, ఓఆర్‌డబ్ల్యూ హామీద, హాజరా, సునీత, కీజీయా పీర్, ఎడ్యుకేటర్స్ కె.సుకన్య, కళాకారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రోత్సాహక బహుమతులను ప్రదర్శిస్తున్న దృశ్యం

యాడికి, మే 17 ప్రభాతవార్త

తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జె.సి అభిమానుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను లాంచనంగా ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ శనివారము హోరాహోరీగా సాగింది. క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జె.సి.అశ్మిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో 41 జట్లు పాల్గొన నుండగా టోర్నీ ప్రారంభం సందర్భంగా వీరారెడ్డిపల్లి జట్టు, పచ్చారుమేకలపల్లి జట్టు తలపడగా మొదట బ్యాటింగ్ ఎంచుకున్న వీరారెడ్డిపల్లి జట్టు నిర్ణీత ఓవర్లలో 100 పరుగులు సాధించగా తరువాత బరిలోకి దిగిన పచ్చారుమేకలపల్లి జట్టు వీరారెడ్డిపల్లి జట్టుపై విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో చౌడేశ్వరి జట్టు కోట జట్టుపై విజయం సాధించింది. మూడవ మ్యాచ్‌లో ఉప్పలపాడు జట్టు కమలపాడు జట్టుపై విజయం సాధించింది. నాల్గవ మ్యాచ్ లో బాలగణేష్ జట్టు విజన్ స్కూల్ జట్టుపై విజయం సాధించింది. టోర్నీ నిర్వాహకులు మాట్లాడుతూ తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అశ్మిత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ టోర్నీ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి 30 వేల రూపాయలు లియో క్లబ్ ఆఫ్ యాడికి, విశ్వం టీం, రెండవ బహుమతి 20వేల రూపాయలు సీనియర్ క్రికెట్ క్రీడాకారులు, మూడవ బహుమతి టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు తీరంపురం నీలకంఠలు అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే క్రీడాకారులు దాహార్తి తీర్చుకోవడానికి ఆదిరెడ్డి విశాలాక్షి సేవా ట్రస్ట్ వారు కూల్ ప్యూరిఫైడ్ నీరు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు జె.సి. అభిమానులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## అమెరికా అధిపత్యానికి తలవంచిన ప్రధాని

- మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

కదిరి, మే 17 ప్రభాతవార్త

రక్షణ రంగం పట్ల కానీ, సైన్యం పట్ల కానీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, బీజేపీ నాయకులకు ఎలాంటి గౌరవం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వేమయ్యలు పేర్కొన్నారు. శనివారం కదిరి ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్షణ రంగానికి మరో యాభై వేల కోట్లు అదనంగా కేటాయించినట్లు కేంద్రం ప్రకటించిందన్నారు. ఇప్పటికే ఏడు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేసినట్లు ఆయన తెలిపారు. అసలు ఎందుకు.., ఏమి చేయడానికి అన్ని లక్షల కోట్లు కేటాయిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అసలు సైన్యం అంటేనే గౌరవం లేని మీరు ఈ కేటాయింపులతో ఏమి చేయాలనుకున్నారు. ఒక ఉప ముఖ్యమంత్రి అంటారు భారత దేశ ప్రజలు, సైన్యం ప్రధాని మోడీ కాళ్ళు మొక్కాలని చెబుతున్నారు. ప్రధాని మోడీ కాళ్ళు ఎందుకు మొక్కాలి..,ట్రంపుకు లొంగిపోయినందుకు మొక్కల్నా..., లేక అమెరికాకు గులాం గిరి చేసినందులకు మొక్కల్నా.. అంటూ ఆయన ప్రశ్నించారు. పెహల్గాంలో మన సైనికులు 26మంది చనిపోతే మన దేశంలో ఉన్న అన్ని పార్టీలు, వర్గాలు ముక్త కంఠంతో ఖండించాయి. పాకిస్తాన్ దుశ్చర్యపై మండి పడ్డారు. టెర్రరిజాన్ని తుదముట్టించాలని కోరారు. పాకిస్థాన్ తో యుద్ధం చేయడానికి పూనుకున్నారు. యుద్ధం కూడా పెద్దగా ఏమీ చేసింది లేదు. మేము చెబితేనే పాకిస్తాన్, భారత దేశాలు తోక ముడిశాయని ట్రంపు చెప్పడం మనకు అవమానం కాదా అన్నారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సెకి సీఎండీ రామేశ్వర్ ప్రసాద్ గుప్తాకు ఆలస్యంగా అయినా చర్యలు తీసుకోవడాన్ని సీపీఐ పార్టీ స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెకి ఒప్పందంపై సీపీఐ పార్టీకి ముందు నుండి కూడా అనుమనలున్నట్లు తెలిపారు. సెకి ఒప్పందాన్ని మేము ఆనాడే తప్పుపట్టామని, అయితే ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. మీడియా సమావేశంలో సీపీఐ నాయకులు సురేంద్ర, కదిరప్ప, అంజన్ బాబు, పవన్, లియకత్, రమణయ్య, మధు, జాన్సన్, ఈశ్వరయ్య, అసన్ పాల్గొన్నారు.

## పాలపాటిదిన్నె ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు మే 17, ప్రభాతవార్త



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు.

మండల పరిధిలోని ప్రసిద్దిగాంచిన పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి దేవస్థానం నందు. శనివారం సందర్భంగా. ఆలయ ఈవో రవీంద్ర రాజు, ఆలయ అర్చకులు ఆంజనేయులు దాస్ రెడ్డప్ప దాస్, ఆధ్వర్యంలో ఉదయం ఆంజనేయ స్వామి కి గంగాజల మంగళ స్నానాలు గంధం కుంకుమ పాలాభిషేకం తమల పాకులతో అలంకరణ ప్రత్యేక పుష్పాలతో స్వామివారికి అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు వివిధ ప్రాంతాల నుండి స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ రోజు అన్నదాన కార్యక్రమమునకు సహకరించిన దాతలు ముదిగుబ్బ మండలం దా మానుపల్లి, చెందిన. గోపాల్ రెడ్డి, వెంగమ్మ, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమానికి సహకరించారు.

## మాతృశ్రీ వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డించిన దృశ్యం

అమడగూరు, మే 17 ప్రభాతవార్త

మండలంలోని మాతృశ్రీ వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కడపకు చెందిన రఘునాథ్‌రెడ్డి (చెన్నై), జ్యోతిలు వృద్ధులకు భోజన వసతిని కల్పించారు. అలాగే ప్రతి నెలా వృద్ధులకు భోజన వసతి కల్పిస్తామని, ఆశ్రమానికి తమ వంతు సహాయ సహకారంనఅందిస్తామని వారు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి అన్నదానం చేసిన రఘునాథ్‌రెడ్డి, జ్యోతిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

## వెలుగు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రమును ప్రారంభిస్తున్న ఎంపీడీవో

నల్లచెరువు, మే 17, ప్రభాతవార్త

నల్లచెరువు మండల కేంద్రంలోని వెలుగు ఏపీఎం రవణప్ప, కార్యాలయ సిబ్బంది కలిసి ఎండ తీవ్రంగా ఉండడంతో వచ్చే రాకపోకల గ్రామ ప్రజలకు దాహం తీర్చుకోవడానికి కార్యాలయం ద్వారా చలివేంద్ర కార్యక్రమాన్ని భక్తమన్న కట్ట సమీపంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి రఘునాథ్ గుప్తా ఇ ఓఆర్డి శకుంతల. ఏ‌ఓ రామకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది హనుమంతు సీసీలు అనిమినేటర్లు పాల్గొన్నారు.

## నీటి దుర్వాసనపై పరిశీలించిన ఏఇ

తాడిపత్రిటౌన్, మే 17 ప్రభాతవార్త



నీటిని పరిశీలిస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణంలోని 27వవార్డు ఆసుపత్రిపాలంలో కొళాయి నీరు దుర్వాసన వస్తోందన్న ఫిర్యాదు మేరకు ఏఇ తేజ శనివారం వార్డులో తిరిగి నీటిని పరిశీలించారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన వార్డులో తిరుగుతూ కొళాయి నీటిని పరిశీలించారు.

## ఈ ఫీల్డ్ అసిస్టెంట్ మాకొద్దు

నంబులపూలకుంట, మే 17 ప్రభాతవార్త

అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెట్ మాకొద్దుబాబూ అంటూ నంబుల పూలకుంట మండల పరిషత్ కార్యాలయం వద్ద కూలీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎంపిడిఓ పార్థసారధికి అతనిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకే ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్



ఎద్దులబండి తోలుతున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

ముదిగుబ్బ, మే 17 ప్రభాతవార్త

మహిళల ఆర్థిక స్వావలంబనకే ప్రభుత్వం కట్టుబడి వుందని, అదేవిధంగా సంక్షేమం, సాంకేతికత అభివృద్ధి కోసం ఎన్‌డిఏ కూటమి పాలన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. మండలంలోని నాగారెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించిన శ్రీరాముల గ్రామోత్సవాల్లో భాగంగా మంత్రి సత్యకుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఎద్దుల పోటీలకు జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆసక్తిగా తిలరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాడిపంటలతో పల్లెలు కళకళలాడాలని ఆకాంక్షిస్తూ జరుపుకునే మొలకల పండుగ సందర్భంగా నిర్వహించిన ఎద్దుల పోటీలు మన గ్రామీణ జీవనశైలిని సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో సాంస్కృతి ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా మన భవిష్యత్తు తరాలకు విలువలను చాటి చెప్పే గొప్ప వేదికలుగా నిలుస్తాయన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎద్దుల పందెం పోటీల్లో తమ శక్తి సామర్థ్యాన్ని ప్రదర్శించాయన్నారు. గ్రామస్తులు పెద్దసంఖ్యలో హాజరై ఉత్సవాలను ఆనందంగా ఆస్వాదించారు. ముదిగుబ్బ మండలానికి 500 టైలరింగ్ మిషన్లు మంజూరు చేయడం జరిగిందని ధర్మవరం నియోజకవర్గంలో 6 శిక్షణా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని మహిళలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 33 లక్షల కోట్ల రుణాలు 53 కోట్ల మంది లబ్దిదారులకు అందగా వీరిలో 95 శాతం మంది మహిళలు వుండడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ మహేష్, ముదిగుబ్బ తహశీల్దార్ నారాయణ స్వామి, ఎంపిపి ఆదినారాయణయాదవ్, సర్పంచు లక్ష్మీదేవి, ముదిగుబ్బ మండల టిడిపి కన్వీనర్ అన్నంనేని ప్రభాకర్, బిజెపి మండల అధ్యక్షులు అంజన్‌రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ మనోహర్‌నాయుడు, బిజెపి నాయకులు సోములప్రకాష్, మహిళా సంఘాల ప్రతినిధులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## కే పూలకుంటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ అలేఖ్య

నల్లచెరువు మే 17 ప్రభాత వార్త

నల్లచెరువు మండల పరిధిలోని కే పూలకుంట గ్రామం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరము ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ ప్రజలకు వడదెబ్బలకు సంబంధించిన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓఆర్ఎస్ ద్రావణము మరియు వడదెబ్బకు ఎవరైనా గురైతే వారికి మందులు లతో వైద్య శిబిరం కే పూలు కుంట హై స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ తెలిపారు వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ వడదెబ్బరించి తప్పించుకోవాలంటే రోజు ఐదు లీటర్ల మంచి నీరు తీసుకోవాలని వీలైనంతవరకు ఎండలో తిరగ కూడదని తలపై రుమాలు వేసుకోవాలని ముఖ్యంగా ఉపాధి హామీ పనులుకెళ్లే గ్రామ ప్రజలు పై జాగ్రత్తలు అన్ని తీసుకోవాలని ఒకవేళ బుడదెబ్బ తగిలినచో జ్వరము వాంతులు విరోచనాలు తల తిరగడము అత్యధిక లక్షణాలు కనిపించిన వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని తగ్గకపోతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవి కుమార్ ఎంపీడీవో రఘునాథ గుప్త. ఏవో రామకృష్ణ. ఈవో ఆర్ డి శకుంతల. ఆర్డబ్ల్యూ ఎస్ ఇంజనీర్. పిహెచ్సి సూపర్వైజర్ సుధాకర్.హెల్త్ అసిస్టెంట్ సూర్యనారా యణ రెడ్డి. వెలుగు ఏపీఓ రమణప్ప. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎర్రగుంట్లపల్లిలో చోరీ



దుండగులు దొంగలించిన బీరువాను పరిశీలిస్తున్న ఎస్సై మక్బూల్ బాషా

నల్లచెరువు మే 17 ప్రభాతవార్త

నల్లచెరువు మండలం పరిధిలోని తలమర్ల వాండ్ల పల్లి గ్రామ పంచాయతీలోని ఎర్రగుంట్ల పల్లి గ్రామం నందు ఓ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది విషయం తెలుసుకున్న ఎస్ఐ మబ్బులు భాషా సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని ఆ ఇంటి పరిశీలించి దుండగులు పంటపొలాలకు తీసుకెళ్లిన బీరువాను పగలగొట్టడంతో ఆ బీరువాను పరిశీలించి అనంతపురం క్లూస్ టీం ద్వారా బీరువా పై పలు వేలిముద్రలను తీసుకున్నారు బాధితులు వెంకట మల్లయ్య తెలిపిన వివరాల మేరకు. వెంకట మల్లయ్య భార్య బయమ్మ తో కలిసి శుక్రవారం రాత్రి భోజనం చేసుకొని వెంకట మల్లయ్య నూత్ననగా నిర్మించిన పక్క ఇంట్లో ఇంటిపై నిద్ర పోయామని తెల్లవారుజామున వర్షం పడడంతో ఇంటిపైన లేచి రావడంతో ఇంటికి వేసిన తాళం పగలగొట్టి తలుపులు తెరిచి ఉండడంతో ఇంటిలోకి వెళ్లి పరిశీలించడంతో గుర్తుతెలియని దుండగులు వారి ఇంట్లో చొరబడి గుప్పు చిప్పుగా బీరువాను ఎత్తుకెళ్లారని గమనించిన వారు గ్రామస్తుల కు తెలిపారు గ్రామస్తులు గ్రామ సమీపంలో పరిశీలించగా గ్రామ సమీపంలో పంట పనులను తీసుకెళ్లి పగలగొట్టి నా విషయం పోలీసులకు తెలిపారు బీరువాలో ఉన్న 1 లక్ష 30 వేల నగదుతో పాటు 1.5 తులాల బంగారం తీసుకుని వెళ్లిపోయారని బాధితులు వాపోయారు. కొత్తగా నిర్మి స్తున్న ఇంట్లో పాలిష్ బండ్ల కు తెచ్చుకోవడానికి బెంగళూరులో పనిచేస్తున్న కుమారుడు నగదు పంపించారని బాధితులు కన్నీరు పెట్టుకుని భార్యభయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి, మే 17 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో వున్న అగాపే ఆశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోన ఓబుల్‌రెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య కోన లక్ష్మీదేవి, కుమారుడు కోన రాజారెడ్డి, భార్య రాజేశ్వరి, మనవడు రవితేజ, మనవరాలు మానస కుటుంబసభ్యులు ఆశ్రమంలోని నిరాశ్రయులకు భోజనాలు సిద్ధపరచి అన్నదానం చేశారు. దీంతో ఆశ్రమ నిర్వాహకులు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలి

-విస్తృతస్థాయి సమావేశంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





సర్వసభ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తనకల్లు, మే 17 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. తనకల్లు మండలంలోని మండ్లిపల్లి మిట్టమీద గల ఎస్ఎంఎన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తొలుత వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలతో తమ గ్రామాల్లో వున్న సమస్యలను తెలపాలని సూచించగా వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు తమ గ్రామాల్లోను తమ వ్యక్తిగత సమస్యలను ఆయన ముందు ఏకరువు పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా నియోజకవర్గంలో రాజకీయాలు చేస్తున్నానని, అధికారంలో వున్న లేకపోయినా ఒకే విధంగా కార్యకర్తలకు అండగా వున్నానని, ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి నుండి బలంగా వుందని, వారిని సమీకరించి వారి సమస్యలను బాధలను పరిష్కరించే విధంగా మండల నాయకత్వం బాధ్యత తీసుకొని ముందుండాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండి తాను ఎమ్మెల్యేగా ప్రస్తుతం వున్నానని, ఇదేవిధంగా గతంలో జరిగి వుంటే నియోజకవర్గం రూపు రేఖలు మార్చే వాడినని, అప్పుడు స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం వల్ల నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని, ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని కార్యకర్తలు అందరూ ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని అందుకు తన వంతు కృషి చేస్తానని ఏ కార్యకర్త అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. నియోజకవర్గంలో పలుచోట్ల కొన్ని సమస్యలు వున్నాయని వాటిని పరిష్కరించి ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాననని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, పర్వీన్‌భాను, మాజీ కన్వీనర్ శంకర్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి రవీంద్రారెడ్డి, రాజారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్‌కుమార్, బ్రహ్మానందరెడ్డి, సోంపాళ్యం నాగభూషణ, పిజి మల్లికార్జున, జరిపిటి రవి, దేశాయి ప్రభాకర్‌రెడ్డి, తోట సరోజమ్మ, వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్

నంబులపూలకుంట, మే 17 ప్రభాతవార్త



వివిధ గ్రామాల్లో జరుగుతున్న స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమాల దృశ్యాలు

నంబులపూలకుంట మండలంలోని 14 గ్రామపంచాయతీలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యంగా బీట్ ద హీట్ అనే కార్యక్రమం పైన ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్యక్రమాల పైన, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పనితీరుపైన, తడి చెత్త పొడి చెత్త రోజు గ్రామాలలో ప్రతి ఇంటి నుండి సేకరించుట గురించి అవగాహన కల్పించారు. మండల కేంద్రం ఎంపీకుంట గ్రామంలో ధనాన్ చెరువు గ్రామంలో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ధనియాల చెరువు, తిమ్మమ్మ మర్రిమాను గౌకనపల్లి గ్రామాలలో సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

## భక్తిశ్రద్ధలతో పసిబాల చిన్నమ్మ గ్రామోత్సవం



అభరణాల పెట్టకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఓబుళదేవరచెరువు, మే 17, ప్రభాతవార్త

మండలంలోని డబురువారిపల్లి పంచాయితీ బత్తినిపల్లిలో గౌనివంశీయుల ఆడపడుచు పసిబాల చిన్నమ్మ తల్లి గ్రామోత్సవం శనివారం గౌనీవంశీయులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గౌని చిన్నప్ప కుమారులు, గౌని కుటుంబ సభ్యులు ఓబులప్ప, చెన్నప్ప, కేశవలు చిన్నమ్మ ధరించిన ఆభరణాలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఒ పెట్టలో ఆభరణాలు ఉంచి గ్రామ వీధుల్లో ఊరేగించారు. స్థానికులు, చుట్టపరిసర ప్రాంతాల వారు అమ్మవారికి కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఉరుములు, దప్పుచప్పుల మధ్య అమ్మవారిని మెట్టినిల్లు వంకరకుంటకు సాగనంపారు. మెట్టినిల్లు వంకరకుంట నాటి నల్లబల్లి గ్రామంలో అమ్మవారికి జాతర నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారి అభరణాలు బత్తినిపల్లికి చేరుస్తారు. దీంతో జాతర ముగుస్తుంది. ప్రధానంగా సంతానం కలగని వారు అమ్మవారికి మొక్కుబడులు చెల్లిస్తే సంతానం కలుగుతుందని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి వద్ద పండుగ వాతావారణం నెలకొంది.

## నీటి తొట్టెలు సద్వినియోగం చేసుకోవాలి



నీటితొట్టెను ప్రారంభిస్తున్న అధికారులు

ఓబుళదేవరచెరువు, మే 17, ప్రభాతవార్త

వేసవిలో పశువుల దాహర్తిని తీర్చుకునేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నీటి తొట్టెలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ సూచించారు. మండలంలోని కొండకమర్ల పంచాయితీ వీరప్పగారిపల్లిలో శనివారం తహశీల్దార్ అనంతాచారి, ఏపిఓ మంజుల, కూటమి నాయకులు జాకీర్ అహ్మద్, ఇడగుట్ట ఆంజనేయులు, సంఘాల శ్రీనివాసులు, ఇ మ్రాన్, సంఘాల శ్రీనివాసులు తో కలసి నూతనంగా నిర్మించిన నీటి తొట్టెలను ప్రారంభించారు. వేసవిలో మూగజీవాలకు నీటి కొరత రాకుండా ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా నీటి తొట్టెలను ఏర్పాటు చేసిందని, పశుకాపరులు వీటిని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ లక్ష్య సాధనలో భాగం కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లికార్జున, టిఏలు సాయినాథ్‌రెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, ఎఫ్ఏలు శంకర్‌నాయక్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్యం కల్పించే విధంగా.. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

- గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని మూడు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు

- ఎంపిడిఓ నరేంద్రకుమార్, పంచాయతీ ఇఓ సుబ్రహ్మణ్యం, సంజయ్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు

గోరంట్ల, మే 17 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ, తహశీల్దార్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఎంపిడిఓ నరేంద్రకుమార్, మేజర్ పంచాయతీ ఇఓ సుబ్రహ్మణ్యం, సంజయ్ ఆధ్వర్యంలో గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని మూడు ప్రాంతాల్లో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా 3వ శనివారం గోరంట్ల గ్రామ పంచాయతీలో మూడు ప్రదేశాల్లో ఇతివృత్తం అయిన బీట్ ద హీట్ పైన అవగాహన కార్యక్రమాలు, మానవహారాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు గుమ్మయగారి పల్లి క్రాస్‌లో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ప్రజల సమక్షంలో నాయకులు ప్రజాప్రతినిధుల సమక్షంలో ఉద్యోగస్తులు పాల్గొని ప్రజలకు చేపడుతున్న ప్రోగ్రాం గురించి వివరించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి మన చుట్టూ వున్న ప్రదేశాలు ప్రజలు ఎండ వేడి నుండి తట్టుకునే మార్గాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను మనందరం వినియోగాన్ని తగ్గించుకోవాలని, ప్రత్యేకమైన శానిటేషన్ కార్యక్రమాలు వీధుల్లో జరుపుకుంటూ మన కుటుంబం మన వీధి మన ఊరు శుభ్రంగా వుంచుకోవాలని పిలుపునిచ్చారు. 8.45 గంటలకు మసీదు సర్కిల్ లో, 9 గంటలకు ఆసుపత్రి ఎదురుగా మానవహారం మరియు అవగాహన సదస్సు ప్రతిజ్ఞ, ఎంఆర్‌సిలో హెల్త్ క్యాంపు, చెట్లు నాటే కార్యక్రమం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్రకుమార్, తహశీల్దార్ మారుతి, నాగేనాయక్, పంచాయతీ ఇఓ సుబ్బరాయుడు, సంజయ్, టిడిపి పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, ఆగిశం నాగరాజు, మేకల జయరాం, దేవరకొండ ఉమాశంకర్‌లతో పాటు ఏఎన్ఎం, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.


మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

# జాతీయ జెండాల రెపరెపల్లో గోరంట్లలో తిరంగా యాత్ర

-బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ..పాల్గొన్న ప్రజానీకం

గోరంట్ల, మే 17 ప్రభాతవార్త


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న జవాన్లకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు గోరంట్లలో తిరంగా ర్యాలీ వందేమాతరం నినాదాల మధ్య హోరెత్తించింది. గోరంట్ల పట్టణ కేంద్రంలో శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజల నేతృతంలో పట్టణంలోని విజయ్‌కుమార్ పెట్రోల్ బంక్ వద్ద నుండి బస్టాండ్ వరకు జాతీయ జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీర జవాన్లకు జోహార్లు, పాకిస్తాన్ డౌన్ డౌన్, వందేమాతరం నినాదాలతో వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, వడల చంద్రశేఖర్‌రెడ్డి, జెకె జగన్‌మోహన్, వెంకటాచలం, బేకరీ అశోక్, శంకర్‌రెడ్డి, పూల గంగాధర్, యువమోర్చా మండల అధ్యక్షులు కొర్రు ఆంజనేయులు, దేవిస్వామి, హరినాథ్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, అన్నపూర్ణ ఆదినారాయణ, మైనార్టీ మహిళా నాయకురాలు ముంతాజమ్మ, కాటేపల్లి నరేష్, మదాని అకాడమీ చైర్మన్ ఫక్రుద్దీన్, చిన్న, జౌళి లక్ష్మినారాయణ, శంకర, తుకారం, మణికంత, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

# వ్యక్తిగత పరిశుభ్రతే ఆరోగ్యప్రదం

-మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, మే 17 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తద్వారా ఆరోగ్యవంతంగా వుండాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా ఆకాంక్షించారు. పట్టణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. గాంధీచౌక్ వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహబూబ్‌బాషా, నాగార్జున, హరి కిరణ్, ఫయాజ్, చంద్రశేఖర్, సురేఖ, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-తహశీల్దార్ ఓబులేసు

గుత్తి, మే 17 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం వున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా వుండాలని తహశీల్దార్ ఓబులేసు సూచించారు. వర్షం కురిసే సమయంలో చెట్లు, టవర్లు, బహిరంగ ప్రదేశాల్లో వుండరాదన్నారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన నేపథ్యంలో కంట్రోల్ రూం సెల్ 08552-223560, తహశీల్దార్ 9493188832 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని ఏదైనా సమస్య ఉత్పన్నమైతే తమ దృష్టికి తీసుకరావాలని ఆయన కోరారు.

# రెండు గోల్డ్ మెడల్స్‌తో గేట్స్ విద్యార్థుల ప్రతిభ

గుత్తి, మే 17 ప్రభాతవార్త

గుత్తి పట్టణ సమీపంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఇద్దరు బంగారు పతకాలు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు సబియా సుల్తానా ఈఈఈ విభాగంలో, చల్లా నాగేంద్ర సిఎస్ఈ డేటా సైన్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ మేరకు వారు జెఎన్‌టియు యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ చేతుల మీదుగా ఈ పతకాలను అందుకున్నారు. యూనివర్సిటీ పరిధిలో 12 మందికి బంగారు పతకాలు రాగా ఇందులో ఇరువురు గేట్స్ కళాశాల విద్యార్థులు వుండడం హర్షనీయమని కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. నాణ్యమైన విద్య ప్రమాణాలు, కఠినమైన అకాడమీ శిక్షణ, అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల పట్టుదల శ్రమ ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, అధ్యాపకులు అభినందించారు.

# సచివాలయాల్లో వైద్య శిబిరాలు

గుత్తి, మే 17 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డు సచివాలయాల్లో శనివారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. అత్యవసరమైతే తప్ప వేసవికాలంలో బయటకు రాకూడదని ఆయన సూచించారు.

# వర్షాలు అధికంగా కురిసే అవకాశం అప్రమత్తంగా ఉండండి డిప్యూటీ తహసిల్దారు

బ్రహ్మ సముద్రం మే 17 ప్రభాతవార్త

వాతావరణశాఖ అందించిన సమాచారం మేరకు రాబోవు రెండు మూడు రోజులలో బారీవర్షాలు కురిసే అవకాశంఉందని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల్లో ఉండరాదని విద్యుత్ తీగలు పడిన చోట ముట్టుకోరాదని చెట్లకింద బిల్డింగుల కింద ఉండక సురక్షిత ప్రాంతాల్లో ఉండా లని డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ రెడ్డి పత్రికా ప్రకటనలో తేలి చేశారు

# కల్లుమర్రిలో నీటి తొట్టెలను ప్రారంభించిన స్పెషలాఫీసర్


నీటి తొట్టెలను ప్రారంభిస్తున్న స్పెషలాఫీసర్

మడకశిర మే 17 ప్రభాతవార్త:

టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల కోసం సర్పంచ్ గంగమ్మ నాగరాజు ఆధ్వర్యంలో 10 నీటి తొట్టిలను నిర్మించారు. శనివారం పశువుల నీటి తొట్టిలను స్పెషలాఫీసర్ ప్రారంభించారు. కల్లుమర్రి పంచాయతీ నందు 10 పశువుల నీటి తొట్టిలను సర్పంచ్ గంగమ్మ నాగరాజు ఆధ్వర్యంలో నిర్మించారు. ఈ కార్యక్రమంలో మడకశిర స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ ఎంపీడీవో ఏపీవో సర్పంచ్ గంగమ్మ నాగరాజు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు జేయి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సంతో నేలకొరిగిన అరటి తోటలు

దిక్కుతోచని స్థితిలో రైతులు

తాడిమర్రి మే 17 (ప్రభాతవార్త)


అరటి తోటలో దిగాలుగా ఉన్న రైతు

మండల పరిధిలోని గుడ్డంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం వల్ల కౌలురైతు ఓబుళపతి కి చెందిన సుమారు 12,ఎకరాల విస్తీర్ణంలో సాగుచేసిన అరటి తోట దీనివల్ల రైతు ఓబుళపతికి 12 ,లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని బాధితరైతు వాపోయారు. పంట చేతికి అంది వచ్చిన సమయంలో ప్రకృతి వైపరీత్యంతో నిండా మునిగిపోయామని ఆవేదన చెందారు. తమను ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని వేడుకున్నారు.

# మూగజీవాలకు నీటి తొట్టెలను ప్రారంభోత్సవం చేస్తున్న అధికారులు

తాడిమర్రి మే 17 (ప్రభాతవార్త)


నీటి తొట్టెల ప్రారంభిస్తున్న అధికారులు

మండల పరిధిలోని మరువ పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువుల నీటి తొట్టెలకు శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఓ అనిల్ కుమార్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి నారాయణస్వామి హాజరై ప్రారంభోత్సవం చేశారు. స్వచ్ఛ ఆంధ్రస్వర్ణఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏపీవో అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఒక్కొక్క తొట్టె కు సుమారు35 వేల రూపాయల ఖర్చు తో నిర్మించడం జరిగిందని వీటిని పరిశుభ్రంగా ఉంచుకొని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు చింతల వన్నూరు రెడ్డి రాజశేఖర్ టి ఏ వెంకటకృష్ణ వెటర్నరీ అసిస్టెంట్ మనోహర్ ఎఫ్ఏ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

కొత్తచెరువు మే 17 ప్రభాతవార్త.

సత్య సాయి జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయని డిఐఈ ఓ సయ్యద్ మోలా తెలిపారు శనివారం చివరి రోజు రసాయన శాస్త్రం, మరియు వ్యాపార గణాంకశాస్త్రము పరీక్షలు జరిగాయి. ఉదయం జరిగిన ప్రథమ సంవత్సర పరీక్షలో 4594 మంది విద్యార్థులకు గాను 4118 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 471 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మధ్యాహ్నం జరిగిన ద్వితీయ సంవత్సర పరీక్షలో 1170 మంది విద్యార్థులు గాను 1092 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 77 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. కదిరి పట్టణంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సయ్యద్ మోలా జిల్లా పరీక్ష పర్యవేక్షణ కమిటీ సభ్యులు రామరాజు చెన్నకేశవ ప్రసాద్ పరిశీలించారు.

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి ప్రతీఒక్కరూ మొక్కలు నాటాలి

- ప్రతి కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించాలి. - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై సబికులతో ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ , గ్రామ సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ , సర్కిల్ నందు మానవహారం ఏర్పాటుచేసిన దృశ్యం

కొత్తచెరువు,, మే 17 ప్రభాతవార్త.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతీఒక్కరి జీవితంలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు మన ప్రాంతం, మన రాష్ట్రం స్వచ్ఛదనంతో ఉన్నప్పుడే స్వర్ణాంధ్ర సాధన సాధ్యమవుతుందని అన్నారు. ప్రతీఒక్కరూ స్వచ్ఛాంధ్ర సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కొత్తచెరువుమండలప్రధాన కేంద్రం నెహ్రూసర్కిల్ నందు శనివారం జరిగిన స్వచ్ఛాంధ్రస్వచ్ఛదివస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ముందుగా నెహ్రుసర్కిల్ కొత్తచెరువు మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికులు వివిధ శాఖ అధికారులు గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులతో మానవహారంగా ఏర్పడ్డారు సబికులచే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ప్రతిజ్ఞ గావించారు. అనంతరం పుట్టపర్తి రోడ్డు బస్టాండ్ నందు చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కొత్తచెరువు మేజర్ పంచాయతీ కార్యాలయం నందు జరిగిన గ్రామసభ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉష్ణ తాపం నుంచి ఉపశమనం కల్గించే లక్ష్యంతో ఈ నెల (మే నెల)స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈరోజునుంచీ నెలరోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో వేడి నుంచి రక్షణ పొందే మార్గాలు, వడదెబ్బపై అవగాహన, నివారణా చర్యలను సూచించడం, చలివేంద్రాల ఏర్పాటు, మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. మానవ దేహంలో అధిక శాతం నీరు ఉంటుందని తెలిపారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరు నీరు సమృద్ధిగా తాగాలని తెలిపారు. పశుపక్షాదులకు సైతం త్రాగునీరు అందించే ఏర్పాటు చేయాలని కోరారు. చెట్లు వాతావరణ తాపాన్ని తగ్గిస్తాయని, కాబట్టి ప్రతీఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని సూచించారు. ప్రతీఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్యకరంగా ఉంటారని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, ఎమ్మార్వో నీలకంఠారెడ్డి, ఎంపీడీవో నటరాజ్, మెడికల్ ఆఫీసర్ అశ్వత్ బాబు, డిటి బాల ఆంజనేయులు మేజర్ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి కన్వీనర్ ఒలిపి శీన మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా వివిధ శాఖ అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర బీట్ ది హీట్" కార్యక్రమం


స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను గ్రామస్తులు ఎంపీడీవో

ధర్మవరం రూరల్ మే 17 ప్రభాతవార్త

ధర్మవరం మండల పరిధిలోని రేగాటి పల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర "బీట్ ది హీట్" కార్యక్రమం వేసవి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో సాయి మనోహర్ రాష్ట్ర జనసేన నాయకులు చిల్నక మధుసూదన్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (శీతీశీ) కార్యక్రమం "బీట్ ది హీట్" పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో వేసవి తాపాన్ని ఎలా ఎదుర్కోవాలో వాటి వలన కలుగు ప్రయోజనాలు గ్రామస్తులు తెలుపుతూ ఆరోగ్యంగా ఉండటానికి పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, మరియు సమకాలీన సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వేసవి తీవ్రత పెరుగుతున్న సమయంలో వడదెబ్బకు గురికాకుండా తగినంత నీరు త్రాగడం, ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ఎండలో తిరగకపోవడం, లేత వన్నెల దుస్తులు ధరించడం వంటివి పాటించాలని ఆసక్తి కలిగించే విధంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ క్రమంలో భాగంగా గ్రామ పరిశుభ్రతా పనులను తాగునీటి సౌకర్యాలు, నీడ కేంద్రాల ఏర్పాటు వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి . శివ భాస్కర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వెలుగు దిదిలు, యానిమేటర్లు, స్వయం సహాయక బృంద సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ జయరాం రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వేదికలో ఈ నెల 20న టిడిపి మినీ మహానాడు

కళ్యాణదుర్గం, మే 17 ప్రభాతవార్త :


కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు

కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ప్రజా వేదికలో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మినీ మహానాడు వేడుకలను నిర్వహిస్తున్నట్లు కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్నిమండలాలనుండి తెలుగుదేశం పార్టీ నాయకులు అనుబంధ సంస్థల ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం...!

మొక్కల పెంపకంతో ఎండ నివారించవచ్చు ఆర్డిఓ మహేష్.

ధర్మవరం, మే 17(ప్రభాతవార్త)


ధర్మవరంలో అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీఓ మహేశ్

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లబిస్తుందని ఆర్డీఓమహేశ్ అన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం అధికారులతో కలిసి ఆర్డీఓ మహేశ్ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆర్డీఓ మహేశ్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ..పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు.మొక్కలను నాటడం వల్ల ఎండతీవ్రతను అరికట్టవచ్చన్నారు. ఎండ తీవ్రత కారణంగా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని వీలైనంత వరకు ఎండలో తిరగకుండా ఇంటివద్దనే ఉండాలన్నారు. ప్రజలు అధికారులు కలిసికట్టుగా గ్లోబల్ వార్మింగ్ తగ్గించడంలో బాగంగా కావాలన్నారు.

# ధర్మవరంలో వికలాంగ పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించిన విద్యాశాఖ అధికారులు...!

ధర్మవరం, మే 17(ప్రభాతవార్త)


సర్వేనిర్వహిస్తున్న భవిత కేంద్ర ఉపాధ్యాయులు

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక అవసరాల గల పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించడానికి, సర్వే చేపట్టిందని ఎం ఈఓ1రాజేశ్వరి, ఎంఈఓ2 గోపాల్నాయక్లు తెలిపారు. ఈ మేరకు భవిత కేంద్ర ఉపాధ్యాయులు సరస్వతి, మల్లికార్జునులు ఇందిరమ్మకాలనీలోసర్వే నిర్వహించారు. కాలనీలో ఓ విద్యార్థిని గుర్తించి తల్లిదండ్రులకు పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు.

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు.



కనగానపల్లి మే 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివారం ఆర్యవైశ్యుల కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవిగ్రహాన్ని ట్రాక్టర్ పై ఉంచి మేళ తాళాల తో గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు చేశారు. అనంతరం అమ్మవారికి టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్యవైశ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వడ దెబ్బకు వ్యక్తి మృతి

బెలుగుప్ప, మే 17 ప్రభాతవార్త


వడదెబ్బకు మృతి చెందిన బోయ శ్రీనివాసులు

బెలుగుప్ప మండల కేంద్రంలో శనివారం ఈరాపురం బోయ శ్రీనివాసులు(42) వడ దెబ్బతో మృతి చెందాడని ఆయన భార్య రాధిక తెలిపారు. వివరాల మేరకు మధ్యాహ్నం కూలీ పనులకు వెళ్లి పని చేసుకుని ఇంటికి రాగానే నీరసనతో కింద పడిపోయాడు. వెంటనే వైద్యశాలకు వెళ్లగా వెంటనే అక్కడి నుంచి చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ఆసుపత్రికి తరలిస్తుండగా రోడ్డు మార్గ మధ్యంలో మృతి చెందాడని, కళ్యాణదుర్గం ప్రభుత్వ వైద్యులు తెలిపారు. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని వారు విన్నవించారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

బెలుగుప్ప, మే 17 ప్రభాతవార్త


స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల పరిధిలో అంకంపల్లి, తగ్గపర్తి, బెలుగుప్పలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర, హీటాప్‌ది హీట్ అనే ప్లెక్సీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల అభివృద్ధి అధికారి లక్ష్మినారాయణ, పంచాయితీ కార్యదర్శి వర్ల శంకర్, అంకంపల్లి కార్యదర్శి జగదీష్, బెలుగుప్ప గ్రామానికి చెందిన తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, స్వచ్ఛభారత్ కార్మికులతో ప్రతి నెలా 3వ శనివారం పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలలో మహిళా సంఘాలకు, వాటిపై కొన్ని విషయాలను తెలియజేశారు. అనంతరం చెత్తనుంచి సంపద తయారు చేయడంలో స్వచ్ఛభారత్ కార్మికులు ప్రతిరోజు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఎండా కాలంలో ఉపాధి కూలీలు పని చేసే కూలీలకు వేసవిపై జాగ్రత్తలను తెలియజేయాలని, మండలంలో చలివేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని ప్రతి ఒకవ్యక్తి 11నుంచి 4గంటలవరకు ఎండకు తిరగరాదని, ఈ సమయాలలో వడదెబ్బ తగులుతుందని వారికి తగు జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు, పోలీసు సిబ్బంది, యానిమేటర్లు, మహిళా సంఘాలు, సిపిలు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

# పిడుగులు పడే వర్షానికి తగు జాగ్రత్తలు

బెలుగుప్ప, మే 17 ప్రభాతవార్త


తహశీల్దారు షర్మిల

బెలుగుప్ప మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో శనివారం తహశీల్దారు షర్మిల వారంరోజుల్లో పిడుగులు పడే వర్షాలు వస్తున్నాయని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో నివశించే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. పిడుగులు పడే వర్షాలకు చెట్ల కిందగాని, బిల్డింగ్‌ల కింద కానీ ఉండరాదని తెలిపారు. గ్రామంలో పని చేసే అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# మండలంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

బ్రహ్మ సముద్రం మే 17 ప్రభాతవార్త.


స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం దృశ్యం

మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ నందు ఎస్ఐ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర.స్వచ్ఛంధ్ర కార్య క్రమంలలో భాగంగా ఎస్ఐ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో తనసిబ్బందితో స్టేషన్ ఆవరణలో చెత్త చేదా రాని శుభ్రపరిచారు పిల్లలపల్లి సచివాలయం నందు అంగన్వాడి సూపర్వైజర్ కాశింబి, రామాంజి నమ్మ నాగిరెడ్డిపల్లి లో స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా మహిళలందరినీ సమావేశపరిచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత హైసేవ గురించి ప్రతిరోజు ఇంటి చుట్టూ పరిసరాలు ఇంట్లో కూడా శుభ్రంగా ఉండాలని మన ఇల్లు మన వీధి మన గ్రామం శుభ్రంగా ఉన్నప్పుడు మాత్రమే మంచి ఆరోగ్యకరమైన వాతావరణం కలిగి ఉంటామనితల్లులకు అవగాహన కల్పించారు.

